క్లుప్తంగా

ఐదు కాళ్లతో గొర్రెపిల్ల జననం



కాటారం: ఐదు కాళ్లతో ఓ గొర్రె పిల్ల జన్మించిన ఘటన కాటారం మండలంలోని దామెరకుంటలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఈరవేని తిరుపతి యాదవ్‌కు చెందిన గొర్రెపిల్ల ఐదు కాళ్లతో జన్మనించింది. సమాచారం తెలుసుకున్న గ్రామంతో, చుట్టు పక్కల గ్రామ ప్రజలు చూసేందుకు భారీగా తరలివచ్చి, ఆశ్చర్యానికి లోనయ్యారు. జన్యు లోపం కారణంగా అరుదగా ఇలాంటివి జన్మిస్తాయని మండల పశు వైద్యాధికారి అభిషేక్ తెలిపారు.

బియ్యం అందజేత



మహాముత్తారం: మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఒల్లాల పోసాని ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను బీఆర్‌ఎస్ యువనాయకుడు లక్కిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి గురువారం పరామర్శించి 50కేజీల బియ్యాన్ని అందజేశారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు తిప్పనపెల్లి సురేందర్, తూటి పుల్లారెడ్డి, హట్కర్ పూల్‌సింగ్, రమేష్, రాజయ్య, తిరుపతిరెడ్డి, సమ్మిరెడ్డి, సారయ్య, రాజేందర్, కిష్టస్వామి, పోషయ్య తదితరులు ఉన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



ఎస్‌ఎస్ తాడ్వాయి: గ్రామంలోని విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని ట్రాన్స్‌కో డీఈ పులసం నాగేశ్వర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని బీరెల్లి గ్రామ పంచాయతీ పరిధిలో అశన్నగూడెం ఎల్లాపూర్, బీరెల్లి ఎస్సీ కాలనీలో సర్పంచ్ జాజ చంద్రంతో కలిసి సందర్శించారు. గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలపై సర్పంచ్ ఆయనకు వివరించారు. గ్రామంలో కుటుంబాల సంఖ్య పెరిగాయని విద్యుత్ సౌకర్యం కల్పించాలని, గ్రామంలోని పాత ట్రాన్స్‌ఫార్మర్ తొలగించి, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. వేలాడుతున్న వైర్లను సరిచేయాలని డీఈ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. బీరెల్లిలోని ఎస్సీ కాలనీలో కరెంట్ వైర్లు ఇళ్ల మధ్యలో ఉన్నాయని వాటిని తొలగించాలని చెప్పగా వాటి స్థానంలో పెద్ద స్తంభాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని డీఈ తెలిపారు. ఈ సందర్భంగా డీఈని సర్పంచ్ చంద్రం, గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఏఈ వేణుకుమార్, సబ్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్ ఉన్నారు.

పోరాటాల ఫలితంగానే పోడు పట్టాలు

ములుగు రూరల్: పోరాటాల ఫలితంగానే రాష్ట్రంలో పోడు రైతులకు ప్రభుత్వం పట్టాలను పంపిణీ చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శ సభ్యుడు ఎండీ అమ్జద్‌పాషా అన్నారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎం చేసిన సుదీర్ఘ పోరాటంతో మండలంలో 452 మందికి పట్టాలు జారీ అయ్యాయని అన్నారు. ఎండీ గఫూర్ పాషా, కొర్ర రాజు, మామిడి నట్రాజ్, లక్ష్మీ, గుండెబోయిన రవిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీలను భర్తీ చేయాలి

ఏటూరునాగారం: ఐటీడీఏ పరిధిలోని గిరిజన విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను డిప్యూటేషన్ పద్ధతిలో, సీఆర్‌టీలతో భర్తీ చేయాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్‌టీల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు లింగాల శ్రీరాములు అన్నారు. నూతనంగా జాయింట్ యాక్షన్ కమిటీ ఎన్నిక కావడంతో గురువారం మండల కేంద్రంలోని ఐటీడీఏ పీఓ అంకిత్‌ను జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ 317 జీఓ ప్రకారం ఖాళీలను డిప్యూటేషన్, సీఆర్‌టీలతో భర్తీ చేయాలని కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు, డిప్యూటేషన్ల విషయంలో కొన్ని ఉపాధ్యాయేతర సంఘాల జోక్యం ఎక్కువ కావడంతో పాఠశాలల్లోని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో పాడెం కృష్ణప్రసాద్, రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే కరెంట్ కష్టాలు

టేకుమట్ల: కాంగ్రెస్ పార్టీ హయాంలోనే కరెంట్ కష్టాలను రైతులు అనుభవించి, తీవ్ర ఇబ్బందులు పడ్డారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద గురువారం నిరసన తెలిపి మాట్లాడారు. రైతులకు కేవలం 3గంటల విద్యుత్ చాలని మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను గురువారం ఖండించారు. రైతుల ఆర్థికాభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, సర్పంచ్, ఎంపీటీసీలు అడగాని రామారావు, నందికొండ మహిపాల్‌రెడ్డి, స్వామిరావు, సంగి రవి, పొలాల సరోత్తంరెడ్డి, ఆది రఘు, గునిగంటి మహేందర్, ఉద్దమారి మహేష్, గందం సారయ్య, లచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మల్హర్: సబ్‌స్టేషన్ వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



టేకుమట్ల: నిరసన తెలుపుతున్న నాయకులు



చిట్యాల: ధర్నాలో పాల్గొన్న ఎంపీపీ, జెడ్పీటీసీ

ఉచిత కరెంట్ ఇస్తే తట్టుకోలేని కాంగ్రెస్

చిట్యాల: రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా 24 గంటలు కరంట్ ఇస్తుంటే తట్టుకోలేని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్ పంపిణీ చేయడం సరికాదని కేవలం మూడు గంటలు కరంట్ ఇస్తే సరిపోతుందని అనడం సిగ్గుచేటని ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేపట్టిన అనంతరం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ క్రాంతి కుమార్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ మడికొండ రవీందర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు గుర్రపు తిరుపతి గౌడ్, సర్పంచ్‌లు పూర్ణచందర్‌రావు, పుట్టపాక మహేందర్, పోషాలు, జవహర్‌లాల్, ఎంపీటీసీలు కట్కూరి పద్మ నరేందర్, జంబుల తిరుపతి , పిట్ట సురేష్, చిలుముల రమణాచారి, తొటం నవీన్, చిట్టి స్వామి, దామెర రాజు, ఏలేటి రాజు, యుగేందర్, పెరుమాండ్ల రవీందర్ గౌడ్, చాడ అనంద్‌రెడ్డి, దుప్పటి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మల్హర్: ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తాడిచర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద గురువారం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను బీఆర్‌ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి మాటలు తెలంగాణ రైతాంగం మీద విషం జిమ్మే విధంగా ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోసం రాత్రి వేళల్లో మోటార్లు ఆన్ చేయాడానికి రైతులు పరుగులు తీసేవారిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మల్క ప్రకాశ్‌రావు, సర్పంచ్ సత్తయ్య, ఎంపీటీసీ రావుల కల్పన మొగిళి, నాయకులు బూడిద మల్లేష్, అన్నమనేని మధుసూదన్ రావు, దేవిర్నేని రాజేశ్వర్‌రావు, మలేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న సర్పంచ్ సత్యనారాయణ

పలిమెల: మండలంలోని మూకునూర్ గ్రామంలో సర్పంచ్ ఆలం సత్యనారాయణ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, జెడ్పీ చైర్మన్ పుట్ట మధు చిత్రపటాలకు ఆదివాసీలు గురువారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఆదివాసీల ఎన్నో ఏళ్ల కల అయిన పోడు భూముల హక్కు పత్రాల పంపిణీని చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, హక్కు పత్రాల పంపిణీకి కృషి చేసిన ఎమ్మెల్యే పుట్ట మధులకు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొడెం సుధాకర్, పాపారావు, భిక్షపతి, సురేందర్, రాంబాబు, వినోద్, నగేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మన ఊరు-మనబడి పనుల పరిశీలన

పలిమెల: మండలంలోని నీలంపల్లి, పంకెన, సర్వాయిపేట గ్రామాల్లోని పాఠశాలల్లో మన ఊరు మన-బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను గురువారం ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సునీత, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి

ఆగస్టు 2న అవిశ్వాస తీర్మానం

మహదేవపూర్: మండలంలోని ఆరుగురు ఎంపీటీసీలు ఎంపీపీపై అవిశ్వాసం తీర్మానం కోసం సంతకాలతో కుడినా లేఖను ఈ నెల 7న ఆర్డీఓకు అందజేశారు. దీంతో ఆర్డీఓ శ్రీనివాస్ ఆగస్టు 2న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ ఉంటుందని ఎంపీడీఓకు లేఖ పంపించారు. ఎంపీడీఓ రవీంద్రనాథ్ అందరు ఎంపీటీసీలు పాల్గొనాలని ఎంపీటీసీలకు తెలిపారు.

మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై రాజ్‌కుమార్

మహదేవపూర్: మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు తప్పవని ఎస్సై రాజ్‌కుమార్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాంలో భాగంగా గురువారం మండలంలోని పెద్దంపేట గ్రామంలో పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజమున ప్రతీ ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం ఎస్సై గ్రామస్తులతో మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా కష్టపడి ఉన్నత శిఖారాలను అధిరోహించాలని అన్నారు. సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె గురువారం ఎనిమిదవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా కార్మికులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. కార్మికుల సమ్మెకు పలువురు నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి తక్షణమే ఆదుకోవాలని అన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



భూపాలపల్లి రూరల్: కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న కార్మికులు



రేగొండలో..



చిట్యాల: సంఘీభావం తెలుపుతున్న సర్పంచ్‌లు



టేకుమట్లలో..



మహదేవపూర్: నిరసన తెలుపుతున్న కార్మికులు



మహాముత్తారం: సమ్మెలో పాల్గొన్న పంచాయతీ సిబ్బంది

అంచనాకు అనుగుణంగా మొక్కలు నాటాలి

కాటారం: హరితహారం తొమ్మిదో విడతలో భాగంగా అంచనాకు అనుగుణంగా మొక్కలు నాటాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ సూచించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, టీఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీఓ వెంకన్న, ఎంపీఓ ఉపేంద్రయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం హరితహారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. మండలంలో 2023, 24ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 1లక్ష 32వేల 840 మొక్కలను మండలంలో నాటే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామ పంచాయతీల వారిగా మొక్కలు నాటే పని ప్రదేశాన్ని గుర్తించి పంచాయతీల ద్వారా తీర్మానాలు చేయాలని కార్యదర్శులకు సూచించారు. తీర్మానాల కాపీలను ఏపీఓకు అందజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్‌రావు, ఏపీఓ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



మహాముత్తారం: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

ఉపాధిహామీ పనులపై ప్రజావేదిక

కన్నాయిగూడెం: మండలంలోని 11 గ్రామ పంచాయతీల్లో కొన్ని రోజుల నుంచి ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై సోషల్ అడిట్ నిర్వహించారు. అడిట్ అనంతరం గ్రామాల పరిధిలో గ్రామ సభలు నిర్వహించి నివేదికలను ఆడిటర్లు ప్రజలకు వివరించారు. ఈ మేరకు గురువారం మండలంలోని రైతు వేదికలో ఉపాధిహామీ ఉన్నత అధికారులు, ఎంపీపీ జనగం సమ్మక్క అధ్యక్షతన ప్రజావేదికను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో అడిట్ చేసిన ఆడిటర్లు నివేదికల్లో ఉన్న వివరాలను చదివి వినిపించగా అవకతవకలు జరిగినట్లు బయటపడ్డాయి. ఒక్కో కుటుంబానికి రెండు మూడు జాబ్ కార్డులు ఉన్నట్లు వెలువడ్డాయి. సర్వాయి గ్రామ పంచాయతీలో ఒక కుటుంబంలో ఐదు జాబ్ కార్డులు ఉన్నట్లు తేలింది. మొక్కలు నాటకున్న నాటినట్లు బిల్లు, ట్రీ గాడ్స్ బిల్లులు కాజేసినట్లు తెలింది. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలల్లో కలుపుకోని రూ.68,607 రికవరీ ఉన్నట్లు ఈజీఎస్ అడిషనల్ డీఆర్‌డీఏ బాలకృష్ణ తెలిపారు. ఏపీడీ వెంకటనారాయణ, డీసీ రామానాథం, సోషల్ అడిట్ ఇన్‌చార్జ్ రాజశాకర్, ఎంపీడీఓ ఫణి చంద్ర, ఏపీఓ అంకూస్ పాల్గొన్నారు.



ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

మెట్‌పల్లిలో వైద్యశిబిరం



మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం మెట్‌పల్లి(కన్నెపల్లి) గ్రామ పంచాయతీ పరిధిలో కాళేశ్వరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. గురువారం వైద్యశిబిరంలో పలువురిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తాలను గ్రామస్తులకు వివరించారు. డెంగీ, చికున్ గున్యా, మెదడువాపు, మలేరియా, టయిఫాడ్, ఫైలేరియా వ్యాధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శోభ, వైద్య సిబ్బంది సమ్ము, రాజరమణయ్య, రాజమణి, ఆశవర్కర్లు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



పరామర్శిస్తున్న జెడ్పీటీసీ, నాయకులు

చిట్యాల: మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీకి చెందిన పంబాల సంపత్ అనే ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని జెడ్పీటీసీ గొర్రె సాగర్ గురువారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు మడికొండ రవీందర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్, యూత్ అధ్యక్షుడు తొటం నవీన్, నాయకులు పెరుమాండ్ల రవీందర్ గౌడ్, కట్కూరి రాజేందర్, ఉయ్యాల రమేష్, మొలుగూరి రాకేష్, దాసారపు సృజన్, జన్నే యుగేందర్, రజబెల్లి గుర్రం తిరుపతి, లక్ష్మన్, తదితరులు ఉన్నారు.

ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

వెంకటాపురం(ఎం): ప్రజలకు అధికారులు జవాబుదారీగా ఉండాలని రెడ్కో చైర్మన్ వై.సతీష్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుర్ర రజిత అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి జెడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి, రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రగతి నివేదికలు లేకుండానే సమావేశానికి రావడంపై ఆయా శాఖల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రగతి నివేదికలు లేకుండా సమావేశానికి వస్తే ఎలా అని అధికారులను ప్రశ్నించారు. మండలంలో అధికారుల పనితీరు బాగాలేదని ఇప్పటికైనా మార్చుకోవాలని సూచించారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేదిలేదన్నారు. వచ్చే నెల ఆగస్టు మాసంలో మళ్లీ మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించాలని ఎంపీపీ రజితకు సూచించారు. అధికారులు అందరూ పూర్తి సమాచారంతో మండల సభకు హాజరుకావాలని, మండల సభకు హాజరుకాని అధికారులకు షోకాజ్ నోటీసులు అందించడమే కాకుండా ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు చెందిన అధికారులు వారి శాఖ తరపున చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఈ క్రమంలో మిషన్ భగీరథ నీరు మురికినీరుగా వస్తున్నాయని, ఈ నీటిని ప్రజలు ఎలా తాగుతారని వెంకటాపురం ఎంపీటీసీ జంగిలి శ్రీలత, కోఆప్షన్ మెంబర్ జాహీర్‌పాషా అధికారుల ముందు మిషన్ భగీరథ పైపులైను నుండి వచ్చిన నీటిని అధికారులకు చూపెడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని వారు డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి

నూతన కమిటీ ఎన్నిక



వేల్పుల నరేష్, అధ్యక్షుడు



నందు నాయక్, ప్రధాన కార్యదర్శి

భూపాలపల్లి రూరల్: తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్ సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎండీ ఖజా, జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీధర్ గౌడ్ తెలిపారు. అధ్యక్షుడిగా వేల్పుల నరేష్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీరా నందు నాయక్, ఉపాధ్యక్షుడిగా బొనగాని తిరుపతి, కోశాధికారిగా పంజాల వినీత్, ప్రధాన సలహాదారుడిగా గాజుల పూర్ణయ్య, సహాయ కార్యదర్శిగా ప్రభాకర్ ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎల్లవేళలా కార్మికులకు అండగా ఉంటూ తమ హక్కుల ఆశయ సాధన కోసం కృషి చేస్తానని నూతన మండల అధ్యక్షుడు నరేష్ తెలిపారు.

సీతక్కను విమర్శించే స్థాయి లేదు

ములుగు: జాతీయ కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి తుంగతుర్తి ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్‌కు లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్టెవాడ తిరుపతి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ గిరిజన మహిళా అని చూడకుండా అవహేళన చేస్తూ, అవమానించేలా మాట్లాడడం సరికాదని అన్నారు. భేషరతుగా సీతక్కకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సెల్ వెంకటాపురం(ఎం) మండల అధ్యక్షుడు మైస ప్రభాకర్, ములుగు మండల ఉపాధ్యక్షుడు అర్షం రఘు, నాయకులు ఓరుగంటి అనిల్, మాజీ ఎంపీటీసీ బీట్ల కొమురయ్య, రఘు ఉన్నారు.



మాట్లాడుతున్న మట్టెవాడ తిరుపతి